క్లుప్తంగా

వైభవంగా చింతామణి సంబరం



కవిటిలో అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

కవిటి: కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మొక్కులు తీర్చుకునే క్రమంలో ఆదివారం పెద్దసంఖ్యలో సంబరాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దను మేళతాళాలతో బాజాభజంత్రీలతో తిరువీధి చేపట్టారు.

అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం



ఆదిఆంధ్రావీధిలో దేవరను తీసుకు వస్తున్న స్థానికులు

టెక్కలి: టెక్కలి ఆదిఆంధ్రావీధిలో మూగమ్మతల్లి గ్రామ దేవత ఉత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ఆరంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారి దేవరను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. అలాగే నందిగాం మండలం హరిదాసుపురం గ్రామంలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరగనున్న అసిరి పోలమ్మతల్లి గ్రామదేవత తిరుమాను సంబరాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్థులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు దంచే కార్యక్రమాలు చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

కవిటి: పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల్లో పని చేస్తూ మృతి చెందిన శీమూరు గ్రామానికి చెందిన శివంగి గురుమూర్తి కుటుంబానికి అగ్నికుల క్షత్రియ జిల్లా సంఘం, స్టేట్‌యూత్ ఫోర్స్ సభ్యులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. సంయుక్తంగా 70 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు, మండల సంఘం అధ్యక్షుడు పొల్లాయి లక్ష్మణమూర్తి సమక్షంలో గ్రామపెద్దలతో కలిసి మృతుని కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా ఈ పేదకుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులకు విద్యాపరంగా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని యూత్‌ఫోర్స్ స్టేట్ టీంసభ్యులు ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శివంగి ఆదినారాయణ, పాపారావు, పాతిన వెంకటరావు, కీలు శేఖర్ పాల్గొన్నారు.

ఇంటర్ తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న అధ్యాపకులు

కవిటి: ఇంటర్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండలానికి సంబంధించి ప్రథమ సంవత్సరం 98 మంది, ద్వితీయ సంవత్సరంలో 106 పరీక్ష తప్పడంతో వీరందరికీ కవిటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు జరుగుతున్నాయి. వీరంతా త్వరలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షకు హాజరు కానున్నారు.

రచయిత తెప్పలకు సత్కారం



కృష్ణమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాసకు చెందిన కవి, రచయిత డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి ఇటీవల స్వర్ణ నంది పురస్కారం వరించింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం బాపూజీ కళా మందిర్‌లో శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణమూర్తిని దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చిట్టి వెంకటరావు, కార్యదర్శి బంటు రామచంద్రదేవ్, ప్రముఖ పౌరాణిక కళాకారుడు పద్మశ్రీ యడ్ల గోపాలరావు, విశ్రాంత ఆర్జేడీ పాత్రుని పాపారావు, రామలింగస్వామి, నరసింహమూర్తి, హరిసత్యనారాయణ, వెంకటరావు, రమణరావు, జ్యోతి పాల్గొన్నారు.

సర్కార్ విద్యార్థులు అదుర్స్

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. అధిక మార్కులతో మెరిశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మనబడి 'నాడు–నేడు' పథకంతో పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు సమకూరడంతో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. దీంతో చదువుపై సక్రమంగా దృష్టిసారించడంతో ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

- పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తాచాటిన వైనం
- రాణించిన ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు
- మెరుగైన మార్కులు సాధించిన విద్యాకుసుమాలు



581 మార్కులు సాధించిన టెక్కలి ఏపీఎంజేపీ పాఠశాలకు చెందిన ధర్మాన సేవిత (581), తెంబూరు చాందిని (581), హనుమంతు బాంధవి (580)



ఎ.వైష్ణవి(574)

● **టెక్కలి:** టెక్కలి మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 750 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 664 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో గతంలో ఎన్నడూ లేని విధంగా 150 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించడం గమనార్హం. టెక్కలి ఏపీ ఎంజేపీ పాఠశాలకు చెందిన ధర్మాన సేవిత (581), తెంబూరు చాందిని (581), హనుమంతు బాంధవి (580) మార్కులు సాధించారు. లింగాలవలస, నరసింగపల్లి, తలగాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు శత శాతం ఉత్తీర్ణత సాధించాయి. సీతాపురం జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన ఎ.వైష్ణవి (574), జి.ప్రవీణ్‌కుమార్ (568), చాకిపల్లి జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన వి.మణికంఠ (566), ఎం.సుస్మిత (568), రావివలస జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆర్.మనోజ్‌కుమార్ (568), ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.రాము(556), పోలవరం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి.చంద్రశేఖర్ (554) మార్కులు సాధించారు.



రౌతు శ్యామ్ సంధ్య(585)

● **కోటబొమ్మాళి:** కోటబొమ్మాళి బాలుర హైస్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించింది. ఇంగ్లిష్ మీడియంలో 88 మంది, తెలుగు మీడియంలో 65 మంది మొత్తం 153 మంది పరీక్షలు రాయగా 140 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఇంగ్లిష్ మీడియం విద్యాలందరూ ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండు మీడియన్లలో కలిపి 110 మంది ప్రథమ, 21 మంది ద్వితీయ, 9 మంది తృతీయ శ్రేణిలో పాసయ్యారు. రౌతు శ్యామ్ సంధ్య (585) మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. బోయిన మోనీషా (576), గంగు దినేష్ (560), రొక్కం సౌమ్యశ్రీ (558) మరో 24 మంది 500కు పైగా మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం పి.పోలినాయుడు అభినందించారు.

● **ఇచ్ఛాపురం:** ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలను నమోదు చేశారు. పట్టణంలోని ఆరు ప్రభుత్వ, మూడు మున్సిపల్, ప్రభుత్వోన్నత, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు రాణించారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన కొణతాల దివ్యరెడ్డి 600 మార్కులకు 583 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈమె తల్లి రేణురెడ్డి, తండ్రి ధర్మారెడ్డి కూలి పనులు చేసుకుంటూ కుమార్తెను చదివించారు.



కె.విద్యారెడ్డిని అభినందిస్తున్న మండల విద్యాశాఖాధికారి అప్పారావు

కాశీబుగ్గ జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



బైరి లహరి (588)



పల్ల ప్రవళిక (585)




నాగులాపల్లి లక్ష్మీకాంత్ (582)




యాదం రోజా (579)


కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, పలాస మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 84.84 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల వ్యాప్తంగా ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల నుంచి 1557 మంది పరీక్ష రాయగా 1321 మంది పాసయ్యారు. వీరిలో కేవలం ప్రభుత్వ పాఠశాలల నుంచి 876 మంది పరీక్షకు హాజరవ్వగా 673 ఉత్తీర్ణులయ్యారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలకు చెందిన బైరి లహరి 588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అలాగే పల్ల ప్రవళిక 585, నాగులాపల్లి లక్ష్మీకాంత్ 582, యాదం రోజా 579 మార్కులు సాధించారు. కాశీబుగ్గ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 260 మందికి 194 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 150 మంది ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యారు. పలాస ఉన్నత పాఠశాలలో 218 మందికి 140 మంది ఉత్తీర్ణత సాధించగా పాఠశాల టాపర్‌గా ఎస్.జయశ్రీ 574 మార్కులు సాధించింది. బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాల నుంచి 109 మందికి 83 మంది పాసవ్వగా.. తంగుడు జోషిక 575 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. రెంటికోట ఉన్నత పాఠశాల నుంచి 41 మందికి 35 మంది, రంగోయి ఉన్నత పాఠశాల నుంచి 66 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించారు. జి.రాహుల్ 578 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో 56 మందికి 52, చిన్నబాడం ఉన్నత పాఠశాలలో 103 మందికి 88 మంది పాసయ్యారు.




జి.ధనలక్ష్మి (583)




జి.నందిని (583)



పైల చాందిని (581)



బి.హరిబాబు (581)



దొక్కర రాంబాబు (578)

● **కంచిలి:** మఠంసరియాపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినులు జి.ధనలక్ష్మి, జి నందినిలు 583 మార్కులతో మండలంలో మొదటిస్థానంలో నిలిచారు. ముండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శృతి బెహరా 582 మార్కులతో ద్వితీయ స్థానంలోను, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలకు చెందిన బి.హరిబాబు 581, మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన పి.చాందిని 581 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు. జాడుపూడి కేజీబీవీకి చెందిన పులకల హారతి 549, బి.దీపిక 523, మఠంసరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న స్థానిక బీసీ బాలుర హాస్టల్ విద్యార్థి మహమ్మద్ ఇయాజ్ 541, ముండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపిక బెహరా 578, పెద్దశ్రీరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.సంధ్య 576, గోకర్ణపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జశ్వంత్ 573, డీజీపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శృతి 566, పావని 565, జలంత్రకోట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శిల్ల స్నేహ 563, మకరాంపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి అక్షయ్ 559 మార్కులు సాధించారు.




సనపల క్రిష్ణసాయి దత్ (580)




భీష్మప్రియ (578)




టి.అఖిల (577)



టి.అన్వేష్ (574)



డి.వి.ఎస్ వర ప్రసాద్ (573)



పాందర హాసిని (574)

● **సోంపేట:** మండలంలోని 17 ఉన్నత పాఠశాలలకు చెందిన 878 మంది పరీక్షలు రాయగా, 675 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 76 శాతం నమోదైనట్లు ఎంఈవో ఎస్.జొరాడు తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు కూడా సత్తాచాటారు. ఈ పాఠశాలకు చెందిన సనపల క్రిష్ణసాయి దత్ 580, భీష్మ ప్రియ (578), టి.అఖిల(577), టి.అన్వేష్ (574), డి.వి.ఎస్.వరప్రసాద్ 573 మార్కులు సాధించారు. వీరితో పాటు మరో నలుగురు 570 మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 44 మంది 500 మార్కులు సాధించడం విశేషం. విద్యార్థులను ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, అధ్యాపక సిబ్బంది అభినందించారు. పాలవలస ఉన్నత పాఠశాలకు చెందిన పాందర హాసిని 574, మామిడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన సంగారు జీవిత 573, కర్తలిపాలెం పాఠశాలకు చెందిన లాబాల యామిని 566 మార్కులు సాధించారు.

విద్యార్థులకు అభినందన

సంతబొమ్మాళి: ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను దుండుగోపాలపురం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు. 76 మంది పరీక్షలకు హాజరు కాగా 67 మంది (88 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కానురు సాధన ప్రియ 574 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన కింజరాపు కావ్యశ్రీ 573, కొన్న చాందినీ 562 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 9 మంది, 400 మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు సాధించారు. వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10/10 మంది విద్యార్థులు, ఎంజేపీ స్కూల్ 39/39 మంది విద్యార్థులు పాసై శత శాతం ఫలితాలు సాధించారు. అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.జానకీరామయ్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు,కృష్ణవేణి, సీఆర్‌పీ గిరి, రోజా, దయాసాగర్, శివ, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



సంతబొమ్మాళి: సాధన ప్రియ, కింజరాపు కావ్యశ్రీలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



విద్యార్థులను అభినందిస్తున్న గోవిందపురం ఉపాధ్యాయులు



జి. దుర్గా ప్రసాద్ (585)



ఎస్‌.బాలవర్ధన్ (583)



మార్పు అలేఖ్య (571)

వజ్రపుకొత్తూరు: డోకులపాడు ఉన్నత పాఠశాలకు చెందిన జి.దుర్గాప్రసాద్ 585, అక్కుపల్లి బీసీ వెల్ఫేర్ పాఠశాలలో చదివిన ఎస్.బాలవర్ధన్ 583, గోవిందపురం ఉన్నత పాఠశాలలో చదివిన డొక్కరి హర్షవర్ధన్ 580, పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో చదివిన మార్పు అలేఖ్య 571, దాసరి దిలీప్ 563 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు టి.లింగరాజు, ఎం.పద్మనాభరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



వజ్రపుకొత్తూరు: ఇందును సన్మానిస్తున్న దృశ్యం



టెక్కల రూరల్: విద్యార్థినులకు మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు:

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని ఎంఈవో డి.తులసీరావు అన్నారు. మత్స్యకార మారుమూల పల్లెల్లో ఆణిముత్యాల్లాంటి విద్యార్థులు ఉన్నారన్నారు. ఒంకులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన కొండప్ప ఇందు శనివారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 590 సాధించి జిల్లాలో తృతీయ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో తులసీరావు, స్థానిక సర్పంచ్ జోగి అప్పారావు, గ్రామ పెద్దల సమక్షంలో అభినందన సభ నిర్వహించారు. మారుమూల ప్రాంతంలో చదివిన ఇందు చక్కటి మార్కులతో పాటు జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొని జిల్లాకు, మండలానికి గొప్ప పేరు తెచ్చి పెట్టిందని వక్తలు కొనియాడారు. ఇందుతో పాటు తల్లిదండ్రులు ధనరాజు, భానుమతిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కె.సురేఖ, పీఎంసీ చైర్మన్ గుంటి రీటా, సీఆర్‌పీలు ఎం.తాతారావు, శంకరరావు, గ్రామ సంఘం అధ్యక్షుడు ఎల్.శ్రీనివాసరావు ఉన్నారు.

విద్యార్థులకు అభినందనలు

టెక్కలి రూరల్: నందిగాం మండలానికి చెందిన పొందూరు స్పందన (581), గున్న కీర్తన (578), వగాది నీరజ (573) మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అలాగే సింగుపురం మానస (568), వరిశ గనేశ్వరరావు(560), సీహెచ్ ఢిల్లేశ్వరి (563) మార్కులు దక్కించుకున్నారు. వీరిని నందిగాం ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, ఎంఈవో జి.నర్సింహులు, నాయకుడు కుర్మాన బాలకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించి మిఠాయిలు తినిపించారు. ఉత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు.

విశ్వకవి స్ఫూర్తి విశ్వజనీయం

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం :

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్ఫూర్తి విశ్వజనీయమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 162వ జయంతి సందర్భంగా శ్రీకాకుళంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో విగ్రహదాత సాలిగుండం రవికుమార్, శ్రీదేవితో పాటు తిరుమల చైతన్య తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి విశ్వకవి అందించిన గీతాంజలి కావ్యం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో గాంధీ మందిరం కమిటీ ప్రతినిధులు బరాటం లక్ష్మణరావు, జామి భీమశంకర్, నటుకుల మోహన్, వావిలపల్లి జగన్నాథంనాయుడు, కొంక్యాన వేణుగోపాల్, మహీబుల్లా ఖాన్, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, నక్క శంకరరావు, సత్తిబాబు, తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ మందిరంలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీఈఓ తిరుమల చైతన్య

గ్రామదేవతను దర్శించుకున్న ఎమ్మెల్సీ



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: బైరెడ్లపుట్టుగ గ్రామదేవత సంబర మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగాయి. అమ్మవారిని ఎమ్మెల్సీ నర్తు రామారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులున్నారు.

గ్రామదేవతకు జెడ్పీ చైర్‌పర్సన్ పూజలు



ఉత్సవాల్లో చైర్‌పర్సన్ విజయ తదితరులు

కవిటి: ఆర్.కరాపాడు గ్రామదేవత శ్యామలమ్మ అమ్మవారిని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట సర్పంచ్ మురపాల లచ్చయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారావురౌళో, నాయకులు పిట్ట దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఏఈగా కృష్ణ

కోటబొమ్మాళి: స్థానిక విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న లింగుభైరవ కృష్ణకు ఇన్‌చార్జి ఏఈగా బాధ్యతలు అప్పగిస్తూ శ్రీకాకుళం విద్యుత్‌శాఖ ఎస్ఈ దైవప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ ఏఈగా పనిచేసిన బి.వి.సురేష్‌ను శ్రీకాకుళం రూరల్ సబ్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

అల్లూరికి ఘన నివాళి



పలాస: అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



కంచిలి: బూరగాంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పలాస: మామిడిపల్లి గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజల కోసం అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆ మహనీయుడు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వి.మాధవరావు, జడ్డే అప్పయ్య, వంకల పాపయ్య, జుత్తు క్రిష్ణారావు పాల్గొన్నారు.

బూరగాంలో..

కంచిలి: బూరగాం గ్రామంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కప్పగోపీనాథ్, మద్దు సర్వేశ్వరరావు, మద్దిలి భీమారావు, బొట్టా శ్రీరాములు, లింగరాజు, కొక్కిరిరాజు, ఎం. మన్మథరావవు, అప్పారావు, గాంధీ, సాంబమూర్తి, జానకీరావు పాల్గొన్నారు.

బీసీల వ్యతిరేకి చంద్రబాబు

కోటబొమ్మాళి: బీసీల వ్యతిరేకిగా చంద్రబాబు ముద్రపడ్డారని కోటబొమ్మాళి మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు కల్యాణి, బోనెల ఎల్లయ్య, మేడిబోయిన నారాయణరావు అన్నారు. కోటబొమ్మాళిలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. చంద్రబాబు హయాంలో బీసీలకు మేలు జరిగినట్లు గొప్పలు చెప్పుకుంటూ మొసలి కన్నీరు కారుస్తుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెనుకబడిన తరగతుల వారికి అనేక పదవులు కేటాయిస్తూ బీసీల పక్షపాతిగా నిలిచారన్నారు. జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, వరుదు కల్యాణిలకు ఎమ్మెల్సీ పదవులు కేటాయించారన్నారు. టెక్కలి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సాసీపీ విజయం సాధించడం ఖాయమన్నారు.

ఆధునికీకరణ పనులు ప్రారంభం

కాశీబుగ్గ:

పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో నాడు–నేడు పథకంలో భాగంగా కారిడార్ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీసీ నిర్మాణ పనులను ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానిశంకర్, సూపరింటెండెంట్ డాక్టర్ మేఘన, మూడో వార్డు కౌన్సిలర్ సోమేశ్వరరావు తదితరులు పరిశీలించారు. ఆస్పత్రికి రాకపోకలకు జరిపే వివిధ దారులకు అనుకూలంగా నిర్మాణాలు చేపడుతున్నారు.



పనులు పరిశీలిస్తున్న దృశ్యం